LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 73 | సంచిక : 3 | 18.1.2002 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.3.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA ★★★ HOTEL
డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ ఫుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్సులతో కలిపి).

*Signature Club Members only avail 20% Discount.*
Phones : 317777 - 10 Lines

## ఓటమి తప్పదని తెలిసీ గెలుపుపై పందెం కాస్తున్న ముఖ్యమంత్రి

# భాగ్యనగర భాగ్యందక్కేది ఎవరికి?

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల హడావుడి రంజుగా వుంది. మినీ జనరల్ ఎలక్షన్స్‌ను తలపిస్తున్నది. రాజమండ్రి, తిరుపతి, మార్కాపూర్, హిందూపూర్ వంటి తతిమా మునిసిపాలిటీలలోను ఎన్నికలు జరుగుతున్నప్పటికీ అందరి దృష్టి ఒక్క హైదరాబాద్ మీద మాత్రమే కేంద్రీకృతమై వుందిప్పుడు. అందరికంటే తెలుగుదేశం వాదులలో ఈ ఆసక్తి పిసరంత అధికంగా వుందనడం నిజం. రాజధాని నగరం మునిసిపల్ మేయర్ పదవికి వున్న విలువ వల్ల కాదు ఈ ఆసక్తి; ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీలో తలెత్తిన అసమ్మతి చిచ్చు తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ సమర్థతకు జరుగుతన్న తొలి పరీక్ష కావడం వల్లనే ఈ ఫలితం పట్ల అంత కుతూహలం పెరుగుతున్నది. చంద్రబాబు కూడా దానికి తగినట్లే వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో మజ్లిస్ చాలా బలమైన రాజకీయ పార్టీ. ముస్లిం జనసమర్థత అత్యంత అధికంగా వున్న పాతబస్తీ ప్రాంతాలు కార్పొరేషన్ ఫలితాన్ని శాసించడం అనవాయితీ. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన ప్రజలు సాధారణంగా తెలుగుదేశం పట్ల మక్కువ చూపుతున్నారు హైదరాబాద్‌లో. అటువంటి ఓటర్ల ప్రాంతాలు కూకట్‌పల్లి, కుతుబల్లాపూర్ తదితర మునిసిపాలిటీల పరిధిలోకి వస్తారు. అందువల్లనే హైదరాబాద్ కార్పొరేషన్ ఓటర్ల సంఖ్య 29 లక్షలకు పరిమితమై పోయింది. ఇందులో

తొరవ 7వ పేజీలో

## మధ్యతరగతీయులనే మొట్టబోతున్నారు!

కరెంటు ఛార్జీల పెంపకం మరొకసారి పెద్ద రాజకీయ వివాదంగా మారుతున్నది. హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికల తతంగం ముగిసే వరకు ఈ సున్నితమైన అంశాన్ని వెనక్కు నెడుదామని ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు ప్రతిపాదనలు సమర్పించడానికి చివరి గడువు డిశంబర్ నెలాఖరు కావడంతో దాచి పెట్టడం సాధ్యం కాలేదు. అప్పటికీ కేవలం ఆర్థిక పరిస్థితి మీద నివేదిక మాత్రమే ఇచ్చి, రెవిన్యూ లోటు పూడ్చుకోవడానికి తీసుకునే చర్యలపై ఏమీ మాట్లాడకుండా మౌనం వహించారు ట్రాన్స్‌కో అధికారులు. అయితే ఇఆర్‌సి దగ్గర ఆ పప్పులు వుడకలేదు. 15తేది నాటికి అన్ని నిజాలు బయటపెట్టక తప్పలేదు.

రానున్న ఏడాదికి విద్యుత్ రాబడి, ఖర్చు అంచనాలను ఇఆర్‌సికి సమర్పించారు. అందులో అధికారులు తేల్చి చెప్పిన లెక్క - కనీసం 2882 కోట్ల రూపాయల నష్టం తప్పదని.

తొరవ 7వ పేజీలో


# రవి చిన్నపిల్లల ఆసుపత్రి

[ A Unit of RICH Hospitals Pvt. Ltd., ]
పొగతోట, నెల్లూరు - 524 001, ఫోన్స్ : 328562, 326228, 328333 (ఎమర్జెన్సీ)

పురిటి శిశువు నుంచి 14 సం.ల వయస్సు పిల్లల వరకు సరియైన చికిత్సని అందించగల చిన్నపిల్లల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్య సంస్థ.

**గౌ. శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు**
ఆం.ప్ర. సమాచార, పౌరసంబంధాల శాఖామాత్యులు
సమాజానికి ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను పునరంకితం చేస్తారు.

ముఖ్య అతిథి

**డా. శ్రీమతి ఉక్కాల రాజేశ్వరమ్మ గారు**
పార్లమెంటు సభ్యులు, నెల్లూరు.

గౌరవనీయ అతిథులు

**శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారు**
శాసన సభ్యులు, నెల్లూరు

**శ్రీ జి. అనంతరాము గారు, I.A.S.,**
జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, నెల్లూరు.

**శ్రీ కె. శ్రీనివాస రెడ్డి గారు, I.P.S.,**
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు.

ప్రత్యేక ఆహ్వానితులు

**డా. రమేష్, M.D., D.A.,**
చీఫ్ అనస్తటిస్ట్ మరియు ఇన్‌టెన్సివిస్ట్, కె.కె.టి. చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్, చెన్నై

**డా. కె. పాండ్యన్, M.D., D.M. (Neuro.)**
పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్, కె.కె.టి. చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్, చెన్నై

**డా. డి. విజయశేఖరన్, M.D., D.C.H., Ph.D. (Pulmanology)**
పీడియాట్రిక్ పల్మనాలజిస్ట్, కె.కె.టి. చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్, చెన్నై

**శ్రీ కె.వి. రత్నం**
వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్, రత్నం విద్యా సంస్థలు, నెల్లూరు.

20.1.2002 తేది ఆదివారం ఉదయం 8.30 గంటలకు మా ఆవరణములో జరుగు

**15వ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం**

ఈ వార్షికోత్సవ సందర్భంగా జిల్లాలో ప్రప్రథమంగా ప్రారంభించబడుతున్న

**అత్యాధునిక పేషెంట్ కేర్ సిస్టమ్స్**

- రిచ్ మొబైల్ ఐ.సి.యు. ఆన్ వీల్స్.
  (గ్రామీణ, మారుమూల ప్రజలకు ఇంటిముంగిటనే ఇంటెన్సివ్ కేర్ ట్రీట్‌మెంట్ అందించు సౌకర్యం.)
- పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ ల్యాబ్.
- అత్యంత ఆధునిక పీడియాట్రిక్ డీఫిబ్రిలేటర్స్.
- ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్.
- రిచ్ చైల్డ్ హెల్త్ చెక్.

**చిన్నపిల్లల ఆస్తమా మరియు ఊపిరితిత్తుల వ్యాధుల ఉచిత వైద్యశిబిరము**

| | |
|---|---|
| **డా. టి. రవికుమార్, M.D., D.C.H.,** | **శ్రీమతి టి. వసంతలక్ష్మి, M.B.A.** |
| ప్రధాన చిన్నపిల్లల వైద్యనిపుణులు | మేనేజింగ్ డైరెక్టర్ |
| రవి చిన్నపిల్లల ఆసుపత్రి | రిచ్ హాస్పిటల్స్ ప్రై. లిమిటెడ్ |
| వ్యవస్థాపకులు | ఛైర్‌పర్సన్ |
| వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ & రిసెర్చ్ సెంటర్ | వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ & రిసెర్చ్ సెంటర్ |

# నేతల మనోమాలిన్యం తొలగనిదే - మున్సిపల్ మురికి వదలగొట్టలేరు!

మునిసిపల్ మురికి గుంటలో కొంచెం ఫినాయిల్ చల్లి కంపు తగ్గించ డానికి కలెక్టర్ అనంతరాము ప్రయత్నం ప్రారంభించారు. చాలా కాలం తర్వాత సింహపురి పౌరులకు విన్పడుతున్న శుభ వార్త ఇది. కాలం కల్సి వచ్చినందు వల్లనేమో కొత్త కమీషనర్ సోమిరెడ్డి కూడా కొంతలో కొంత కల్సివచ్చే తీరు లోనే కన్పిస్తున్నాడు.

ఇళ్ల ప్లాన్ల అమ్మకం, అనధికార కుళాయిల పంపకం తప్ప ఈ కౌన్సి లర్లకు మరొక వ్యాపకం లేదు. పొద్దున లేచిన దగ్గర నుంచి మునిసిపల్ ఆఫీ సులో ఇదే రచ్చ, ఇదే చర్చ. ఏ రోజు ఎవరు ఎంత సొమ్ము చేసుకున్నారో లెక్కించుకోవడం, అంత తాము తినలేక పోయినందుకు దిగులు పడడం, ఆ లోటు పూరించుకోవడానికి ఏమి చేయా

## నెల్లూరు పురపాలక సంస్థను చక్కదిద్ద డానికి కలెక్టర్ గారు ప్రయత్నం ప్రారంభించారు; ఛైర్మన్, కౌన్సిలర్లు మాత్రం తమ వెనుకటి గుణం మానుకోలేక రచ్చపెట్టుకుంటున్నారు!

నెల్లూరు మునిసిపాలిటీకి మొన్నటి ఎన్నికల నాటి నుంచి శని పట్టింది. ఛైర్మన్ అనురాధమ్మ గారికి ఎక్కడ ఎంత దొరుకుతుందా - తేరగా ఆరగించడానికి అన్న యావ తప్ప పురపాలన వీసమెత్తు కూడా పట్టదు. ఆమె తల దన్నే వాళ్లు - కౌన్సిలర్లు. ఛైర్మన్ చుట్టూ కొందరు కౌన్సిలర్ల వల యం వలె చుట్టుకుని వున్నారు. దొంగ ట్రాక్టర్ బిల్లులు, చెత్త కుప్పల చెక్కులు, కాంట్రాక్టర్ల నుంచి లంచాల దండకాలు, లో అనుక్షణం పథకాలు వేసుకోవడం మాత్రమే జరుగుతున్నది మునిసిపల్ ఆఫీసులో. ఈ లంచాల యావలో పడి సిగ్గుశరం, మానం అభిమానం వంటివన్నీ విడిచేశారు. వీరి అదృష్టం కొద్ది గత ఏడాదిన్నరగా కమీషనర్లు సైతం అదే తానులో కోకలు కావడంతో మునిసి పాలిటీ భ్రష్టుపట్టి పోయింది. అవినీతి ఆరోపణలు ఎన్ని వచ్చినా, వాటిపై ఎంత రచ్చ రేగినా వులుకు పలుకు లేదు. బూడిద కల్పి సిమెంట్ రోడ్లుగా బిల్లులు దండుకున్నా అడిగే వారు లేరు. ప్రభుత్వం వైపు నుంచి కూడా వీసమెత్తు వుపకారం జరగడం లేదు నెల్లూరుకు. బూడిద రోడ్లను స్వయంగా చూసి, ఇంత అక్రమమా అని దీర్ఘాలు తీసి, చర్య తప్పదని భీకరంగా పలికిపోయాడుముని సిపల్ మంత్రి ఫరూఖ్. కాని ఆ వెంటనే హైదరాబాద్ రైలెక్కిన ఛైర్మన్ అను రాధమ్మ గారు మంత్రిని ఐస్ వలె చల్ల బర్చేసి తిరిగి వచ్చేశారు. దానితో రోడ్లలో బూడిద కూడా వానలకు కొట్టుక పోయిం దే తప్ప అందుకు కారకులైన వారి మీద ఈగ కూడా వాలలేదు.

ఛైర్మనాదులలో ఈ ఛండాలపు బుద్ధి, అవినీతి పోకడలు ఎంత మాత్రం తరగలేదనడానికి తాజాగా నిదర్శనం - మొన్న 16తేది డిఆర్ ఉత్తమ హోటల్‌లో జరిగిన ఉదంతం. కమీషనర్ గారు డిఎఫ్ఐడి సమావేశం హడావుడిలో వున్నప్పుడు మంజుల అనే యువతి వచ్చి తన ట్రాక్టర్ బిల్లు అర్జెంటుగా ఇచ్చేయమని తొందరపెట్టిందట. ఆమె ఛైర్మన్ అనుంగు కౌన్సిలర్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనుచరి. కమీషనర్ ఆమె ఫైల్ తెప్పించి చూసి, మీరు అసలు ట్రాక్టర్ అనే పదార్థాన్ని రోడ్డుపై

కొరవ 11వ పేజీలో



మాజీ ఎమ్మెల్యే గౌస్ మొహియుద్దీన్ కుమారుడు జావేద్ అహ్మద్, బి.ఇ., షామాతబ్లం, బిసిఎ, వివాహం డిసెంబర్ 30 తేది నెల్లూరు సిపిఆర్ కళ్యాణమండపంలో జరిగింది.

# సోమిరెడ్డి, ఆనం సంవాదం!

నెల్లూరు రాజకీయ వాదులలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డిలకు చాలా విషయాలలో పోలికలున్నాయి. ఇద్దరూ రాజకీయ వికట కవులు. వీరితో సరసమైన, విరసమైనా ప్రమాదకరమే. అందువల్ల ఇతర రాజకీయ వాదులు వీరితో వ్యవహారం చేసేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని వుంటున్నారు. ఈ రెండు పందెం పొట్టేళ్లు ఒక్క చోట తలపడ్డాయి - మొన్నొకరోజు. గాలి, నిప్పు ఒకే సంచిలో పెట్టచూస్తే ఏమౌ తుందో - అదే జరిగింది!

మొన్న 15తేది హోటల్ ఉత్తమ లో ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదల సదు పాయాల పథకం పరిచయాత్మక సదస్సు జరిగింది. ఇద్దరూ హాజరైనారు. మంత్రి మాట్లాడుతూ మునిసిపాలిటీలో ఛైర్మన్

## తమలపాకుతో ఆయనట్లంటే, తలపుచెక్కతో ఈయనిట్లన్నాడు

అనురాధ, ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి మధ్య రాజకీయ విభేదాల వల్ల అభివృద్ధికి ఆటంకం కల్గుతున్నదని, ఇద్దరూ కాపు వీధి వాసులు కాబట్టి ఒకే

కొరవ 6వ పేజీలో


# శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తుడు, నిరాడంబరుడు, స్నేహశీలి, హోటల్స్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం శ్రమించిన

## శ్రీ యం.యస్. పరమేశ్వరన్ (రాజు)

మరణం మాకు తీరనిలోటు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.



### వైకుంఠసమారాధన

22-1-2002 తేదీ - మంగళవారం

నెల్లూరు, ట్రంకురోడ్డు, గాంధీబొమ్మ వద్దగల వారి స్వగృహమున జరుగును. మిత్రులు, శ్రేయోభిలాషులు గమనించ ప్రార్థన.

హోటల్ మురళీకృష్ణ 70 A/c
మయూరి రెస్టారెంట్ A/c
కోమల విలాస్
హోటల్ రాజేష్
హోటల్ బసోట A/c
హోటల్ దుర్గ
హోటల్ వెంకటరమణ స్టోన్‌హౌస్‌పేట
హోటల్ వెంకటేష్ A/c
అనూష హోటల్
ఓం ఫాస్ట్ ఫుడ్స్
డి.ఆర్. ఉత్తమ * * * Hotel
పావని రెస్టారెంట్ A/c
హోటల్ నాగార్జున
అమరావతి రెస్టారెంట్ A/c
హోటల్ రవీంద్ర

నెల్లూరు జిల్లా హోటల్స్ అసోసియేషన్ :: ఫోన్ : 323362

# నన్ను బ్రతికించుకోండి కాంగ్రెస్‌ను కాపాడుకోండి

కావలిలో కాంగ్రెస్ పార్టీ తాను బ్రతికినంత కాలం 'కలికి అండ్ కంపెనీ'గానే ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డి అన్నారు. నేను ఉన్నంత కాలం కావలిలో కాంగ్రెస్‌కు నేనే నాయకుడిని అందువల్ల కార్యకర్తలంతా, కాంగ్రెస్‌ను కాపాడేందుకు నాకు ఆయురారోగ్యాలు ప్రసాదించమని దేవుళ్లకు పూజలు చేయాలని సలహా ఇచ్చారు.

## కార్యకర్తలకు 'కలికి' హితోక్తి

జలదంకి మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా కావలిలో జరిగిన సభలో కలికి తన సహజధోరణిలో ప్రసంగించారు. తనకున్న ఆస్తినంతా కాంగ్రెస్ పార్టీ కోసమే ఖర్చు చేశానని, ఇప్పుడు తాను జనం తప్ప, ధనం లేని వాడినని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోట్లకు స్వస్తి చెప్పగలిగితే జిల్లాలో పార్టీకి ఎదురే లేదన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సి.వి. శేషారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో ఐక్యత కారణంగానే 20ఏళ్ల తర్వాత జడ్పీ ఛైర్మన్ స్థానాన్ని సాధించామని చెప్పారు. అల్లూరు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ప్రసంగిస్తూ, జిల్లాలోనే అత్యంత ప్రత్యేకత కల్గిన నాయకుల్లో యానాదిరెడ్డి ఒకరన్నారు. మున్సిపల్ ఛైర్మన్ గ్రంథి యానాదిశెట్టి మాట్లాడుతూ, తాను కూడా చివరి నిమిషం వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని అన్నారు. కలికి యానాదిరెడ్డిని తన గురువని, కానీ తనపై ఎందుకు అపవాదులు వస్తున్నాయో అర్థం కావడం లేదని అన్నారు. తనకు తెల్సి ఏ ఎన్నికలోనూ, కాంగ్రెస్ నాయకులకుగానూ, పార్టీకి గానీ ద్రోహం చేయలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, కాంగ్రెస్ జడ్పీటిసి, ఎమ్పీటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, అల్లూరు శాసనసభ్యుడు ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన జన్మభూమి ముగింపు

తరువాయి 8వ పేజీలో

# చింతా! ఏమిటీ రోత వింత!!

అదృష్టంతో రాజకీయ అందలాలను అధిరోహించిన చింతామోహన్ మహా జిత్తులమారి. జనాలకు అరచేతిలో వైకుంఠం చూపగల మాయలమారి. ప్రజలు గొర్రెల కన్నా మందబుద్ధులన్న అభిప్రాయాన్ని నర, నరాన జీర్ణించుకున్న రాజకీయ వాది. ఈ నెల 15తేది వెంకటగిరి ప్రాంతంలో చింతామోహన్ చిత్ర,విచిత్ర పర్యటన చేసి తన సహజ ధోరణిని మరో దఫా ప్రదర్శించారు. తిరుపతిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్నా అక్కడికి ఆయన వెళ్లలేదు. వెంకటగిరిపై ఎందుకు ఆయనకు గాలి మళ్లిందో తెలియదుగాని టౌన్‌లోని ఎన్టీఆర్ వీవర్స్ కాలనీ, కుమ్మరగుంట ప్రాంతాల్లోని చేనేత కార్మికుల ఇళ్లలోకి వెళ్లి వారి వంటపాత్రలపై మూతలు తీసిచూశారు. పండగ పూట కూడా కూరలు వండుకోలేదా అంటూ అక్కడే వారి కుటుంబాలకు వందేసి రూపాయల చొప్పున డబ్బు ఇచ్చారు. అదే విధంగా పాలకొండ సత్రం, సుంకరాళ్లపల్లి గ్రామాలలోని హరిజన వాడల్లోని వారి ఇళ్లలోకి వెళ్లి వారి వంట పాత్రలను కూడా మూతలు తీసి పరిశీలించారు. అక్కడ ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల రూపాయల చొప్పున డబ్బులిచ్చి పండగ జరుపుకోమన్నారు. ఆఫ్రికాలో లాగానే మన ఆంధ్రాలో కూడా ఇంకా పేదరికం అంతం కాలేదన్నారు. 'చింతా' మాటల తీరు అప్పుడే ఆకాశం నుంచి ఊడి పడ్డట్టు భూలోకవాసుల బాధలు తెలియని పరలోకవాసి మాట్లాడినట్లు ఉన్నాయి. మాయమాటలతో జనాన్ని మోసం చెయ్యడంలో 'చింతా' సిద్ధహస్తుడు. కనపడక పోయినా ఏడాదికోసారి కొన్ని నోట్లు వాళ్ల మొహాన కొడితే ఎన్నికలప్పుడు పనికొస్తారన్న భ్రమలో ఆయన బ్రతుకుతుంటాడు. డబ్బుల పంపిణీ తర్వాత అకాల వర్షాలకు మగ్గాలు దెబ్బతిన్న చేనేత కార్మికులు, మినుము పంట నష్టపోయిన రైతులను కలిసి

## జిల్లావార్తలు

పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వ నూతన జౌళి విధానం, ఆర్థిక విధానాలు ప్రపంచీకరణ వంటివే నేడు చేనేత పరిశ్రమను రాష్ట్రంలో సంక్షోభంలో పడేస్తున్నాయని ఉపన్యాసమిచ్చారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమను ఆదుకోవలసిన బాధ్యత చంద్రబాబు ప్రభుత్వంపైనే వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న జన్మభూమి పథకం కేవలం తెలుగుదేశం ప్రచారానికే సరిపోతున్నదని విమర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భవానీ నాగేంద్రప్రసాద్, మాజీ సమితి అధ్యక్షులు అల్లం ఈశ్వరయ్య, మండల పరిషత్ అధ్యక్షులు, టి.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనిమనిషిపై యజమాని కొడుకు దురాగతం

పట్టెడు అన్నం కోసం పనికి కుదిరితే ఆ యజమాని కొడుకు, అతని మిత్రులు ఒక మహిళను నగ్నంగా ఫోటోలు తీసి తమలోని రాక్షసత్వాన్ని ప్రదర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ముంగర విశ్వనాథరెడ్డి యింటిలో ఇస్కపాళెంకు చెందిన ఒక వివాహిత (35) గత కొన్ని సంవత్సరాలుగా వంట మనిషిగా పని చేస్తోంది. రెండు నెలల క్రితం యింట్లో ఎవరూలేని సమయంలో ముంగర విశ్వనాథరెడ్డి కొడుకు ముంగర విక్రమ్‌రెడ్డికి వంట మనిషి మీద కన్ను పడింది. పడిందే తడవుగా విక్రమ్‌రెడ్డి స్నేహితులు దాసరి అంజయ్య, జనార్ధనరెడ్డిలను పిలిచి వంట మనిషిని మేడ మీదకు పిలుచుక రమ్మన్నారు. యజమాని అన్న కొడుకేగా పిలిచిందని ఆమె మేడ మీదకు వెళ్లగా ఆమెను బలవంతంగా గదిలోకి లాగి తలుపేశారు. విక్రమ్‌రెడ్డి ఆమెను రకరకాలుగా లైంగిక వేధింపులకు గురిచేసి బలవంతంగా వివస్త్రను చేసి ఫోటోలు తీశాడట. అంతటితో ఊరుకోకుండా తన స్నేహితుల ప్రక్కన నగ్నంగా ఆమెను పడుకోబెట్టి కొన్ని

తరువాయి 8వ పేజీలో


## శుభాకాంక్షలు



ఆంధ్రరాష్ట్ర వైన్ డీలర్స్ అసోసియేషన్
సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నా మిత్రుడు

# తోట మనోహరం

నీ స్వయంకృషి, పట్టుదల, సత్ప్రవర్తన

"నేనెవరికైనా శత్రువేమో కాని
నా కెవ్వరూ శత్రువులు లేరు" అనే మాట తీరు
"శత్రువుల నాశనం కొరకు ఆలోచించే కంటే
మన అభివృద్ధి గురించి ఆలోచించడం మేలు"
అనే ఆలోచనా తీరు

నీ అభివృద్ధికి మార్గాలు.

యింకా ఎన్నో ఉన్నత పదవులు పొంది, పదవులకు న్యాయం
చేసి మంచి పేరు సాధించాలని ఆశిస్తూ...
హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

నీ బాల్యమిత్రుడు

డా॥ జి. సుబ్బారావు, యం.డి. - రేడియాలజిస్టు

లక్ష్మి స్కాన్ & ఎక్స్ రే

16/1040, పొగతోట, నెల్లూరు - 524 001, ఫోన్: 327823



## కళ్ళద్దాలు, కాంటాక్ట్ లెన్స్‌లతో ఇకవద్దు చింత!
## ఆధునిక దృష్టి ప్రపంచముంది మన చెంత!!

# ప్రారంభోత్సవ ఆహ్వానము

**C-WELL LASIK LASER CENTRE**
CLASIK VISION
15-296, Brindavanam, Opp. Corporation Bank, Nellore.
Ph: 347722, 331961, 324868
e-mail : clasikvision@vsnl.com,
website : www.clasikvision.com

భారతదేశంలోనే ప్రప్రథమంగా అత్యాధునిక మల్టీస్కాన్

# లాసిక్ లేజర్ సెంటర్



**ప్రారంభం**

**20.1.2002 తేది ఆదివారం ఉదయం 9.30 గంటలకు**

ప్రారంభకులు
**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
సమాచార శాఖామాత్యులు

కన్సల్టేషన్ ఛాంబర్ ప్రారంభకులు
**శ్రీ ఆనం వివేకానంద రెడ్డి**
శాసన సభ్యులు, నెల్లూరు

లేజర్ సిస్టమ్ ప్రారంభకులు
**డా. యం. శ్రీనివాసన్,** చీఫ్ మెడికల్ ఆఫీసర్, అరవింద్ ఐ హాస్పిటల్

**ముఖ్య అతిథులు**

**డా. వి. రాజేశ్వరమ్మ**
పార్లమెంటు సభ్యురాలు, నెల్లూరు

**డా. యస్.కె. సుందరమూర్తి**
మెడికల్ డైరెక్టర్, లోటస్ ఐ హాస్పిటల్
కోయంబత్తూరు

**శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి**
ఎమ్మెల్యే, రాపూరు

**డా. ఆర్.వి. రమణి**
మేనేజింగ్ ట్రస్టీ, శంకర ఐ సొసైటి
కోయంబత్తూరు

**శ్రీమతి టి. అనురాధ**
మునిసిపల్ చేర్‌పర్సన్

**శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు**
మాజీ శాసనసభ్యులు
ఆత్మకూరు

**శ్రీమతి టి. శారద**
మాజీ పార్లమెంటు సభ్యురాలు

## డాక్టర్ సోదరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయ ప్రార్థన.

**డా. బి. శివప్రతాప్ రెడ్డి**
M.S., D.O.,

**డా. పి.ఎల్. రావు**
M.S., F-PSM., (మదురై)

**డా. శ్రీమతి హెచ్. భారతి**
MBBS., D.O., F-PSM., (USA)

**డా. కె. జగదీష్‌కుమార్ రెడ్డి**
M.S. FACS., (జర్మనీ)

**డా. యన్. సాయిమురళి**
M.S., D.O. FACS., (USA)

- కళ్లద్దాలు మరియు కాంటాక్ట్ లెన్స్ ద్వారా ఇంతవరకు సరిచేయబడిన హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు సిలిండ్రికల్ పవర్ వంటి సమస్యలను ఇప్పుడు అత్యాదునిక మల్టీస్కాన్ లాసిక్ లేజర్ చికిత్స ఖచ్చితంగా సరిచేస్తుంది.
- అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీలలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నేత్ర వైద్యశాలల్లో తమ నైపుణ్యతను చూపించి, పేరు ప్రఖ్యాతులు గడించిన నేత్ర వైద్య బృందం ద్వారా ఈ మల్టీస్కాన్ లాసిక్ లేజర్ చికిత్స చేయబడుతున్నది.
- 10 ని.ల నుండి 15 ని.ల కాలవ్యవధిలో ఒకేమారు రెండు కళ్ళు చేసుకోదగ్గ అత్యాధునికమైన చాలా సులభకరమైన లాసిక్ లేజర్ చికిత్స అయిన వెనువెంటనే స్పష్టమైన సంపూర్ణ సాధారణ దృష్టి సాధ్యపడుతుంది.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.